# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



శుక్రవారం 05 ఏప్రిల్ 2024, పేజీలు 08

## వేసవికాలం పూర్తయ్యే వరకు నిరంతర త్రాగునీటి సరఫరాకు చర్యలు

**- ప్రత్యేక కార్యదర్శి, కార్మికశాఖ సంచాలకులు కృష్ణఆదిత్య**

**మంచిర్యాల ప్రతినిధి,04, ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్ :**

వేసవికాలం పూర్తయ్యే వరకు ప్రతి ఇంటికి నిరంతర త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని ప్రత్యేక కార్యదర్శి, కార్మికశాఖ సంచాలకులు కృష్ణఆదిత్య అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు బదావత్ సంతోష్, వెంకటేష్ ధోత్రే, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) బి.రాహుల్, దీపక్ తివారిలతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమీషనర్లు,మండల పంచాయతీ అధికారులు, మిషన్ భగీరథ ఏ. ఈ. లతో వేసవికాలం త్రాగునీటి ప్రణాళిక అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యదర్శి కార్మికశాఖ సంచాలకులు మాట్లాడుతూ జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్ ద్వారా ప్రతి ఇంటికి అందుతున్న త్రాగునీటి సరఫరా ప్రక్రియను పరిశీలించాలని, ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా పరిధిలోని జన్నారం మండలానికి కడెం ప్రాజెక్టులో అందుబాటులో ఉన్న 2.3 టి.ఎం.సి. నీటి నుండి సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. మిషన్ భగీరథ పథకం పరిధిలో జిల్లాలో జరుగుతున్న నీటి సరఫరాపై ప్రతి రోజు నివేదిక అందించాలని, బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని 7 మండలాలకు 1.8 టి.ఎం.సి. నీరు అవసరం ఉండగా కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని అడ ప్రాజెక్టు నుండి సరఫరా చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం, హెచ్చుతగ్గులు లేకుండా చూడాలని తెలిపారు. తరువాయి 5లో



## ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం

**- విద్యార్థులకు అత్యవసర వైద్య చికిత్సలు**

**- వైద్య సేవలను పరిశీలించిన కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్**

**నిర్మల్ ఏప్రిల్ 4, సూర్య మేజర్ న్యూస్**

ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ వైద్యాధికారులను ఆదేశించారు.ఫుడ్ పాయిజన్ తో స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నర్సాపూర్ (జి) కేజీబీవీ విద్యార్థులను గురువారం ఆయన పరిశీలించి వైద్యులకు, అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఫుడ్ పాయిజన్ తో అస్వస్థతకు గురైన 26 మంది విద్యార్థులకు అత్యవసర వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో చర్చించడం జరిగిందని, తల్లిదండ్రులెవరు ఆందోళన చెందవద్దని అన్నారు. ఘటనకు సంబంధించి పూర్తి విచారణ జరిపిస్తామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, వైద్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## రానున్న రెండు నెలలు పక్కా ప్రణాళికతో తాగునీటి సరఫరా చేపట్టాలి

- ప్రతీ గ్రామానికి త్రాగు నీటి సరఫరా కార్యాచరణ రూపకల్పన
- గ్రామాలలోని ప్రజలు బావి దగ్గర కు రాకుండా వారి ఇంటివద్దే నీటిని సరఫరా చేయాలి
- ప్రత్యేక అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్

3/లో




## జూన్ 30 వరకు ప్రణాళికబద్ధంగా నిరంతరాయంగా త్రాగునీటి సరఫరాకు చర్యలు

**- ప్రత్యేక కార్యదర్శి, కార్మికశాఖ సంచాలకులు కృష్ణఆదిత్య**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 4 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

జూన్ 30వ తేదీ వరకు ప్రణాళికబద్ధంగా ప్రజలకు నిరంతరాయంగా త్రాగునీటికి అందించేందుకు చర్యలు చేపట్టాలని ప్రత్యేక కార్యదర్శి, కార్మికశాఖ సంచాలకులు కృష్ణఆదిత్య అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు బదావత్ సంతోష్, వెంకటేష్ ధోత్రే, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) బి.రాహుల్, దీపక్ తివారిలతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, మండల పంచాయతీ అధికారులు, మిషన్ భగీరథ ఏ. ఈ.లతో వేసవికాలం త్రాగునీటి ప్రణాళిక అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యదర్శి కార్మికశాఖ సంచాలకులు మాట్లాడుతూ వేసవికాలం అయినందున జూన్ మాసాంతం వరకు త్రాగునీటి సరఫరాలో ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రతి ఒక్కరికి నీరు అందించే విధంగా ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. తరువాయి ...5లో



## తాజ్ బాబా సేవ సమితి ఆధ్వర్యంలో అలీ భాయ్ జన్మదిన వేడుకలు



**బెల్లంపల్లి టౌన్, ఏప్రిల్ 4 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి పట్టణ కేంద్రానికి చెందిన బెల్లంపల్లి టౌన్ మైనార్టీ నాయకుడు అలీ భాయ్ జన్మదిని పురస్కరించుకొని బెల్లంపల్లి పట్టణంలో పలుచోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది .తాజ్ బాబా సేవా సమితి ఆధ్వర్యంలో పాత బస్టాండ్ స్టిల్ ఫోటో స్టూడియో ఎదురుగా అల్పాహారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది. అనంతరం రాచర్ల మహేష్ మాట్లాడుతూ అలీ భాయ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, అదేవిధంగా ప్రతి ఒక్కరూ తమ తమ జన్మదిన వేడుకలు ఇతర శుభాకాంక్షలు ఇలాంటి ఆలోచనలతో చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజ్ బాబా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్మాన్ ,శంకర్ స్టూడియో మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### మండల కమిటీ ఆధ్వర్యంలో.

## ఘనంగా అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకలు



**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్**

మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకలు గురువారం పట్టణంలోని విశ్రాంత భవనంలో మాలమహానాడు మండల కమిటీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాలమహానాడు మండల అధ్యక్షుడు గరిసె రవీందర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధకుడు, శ్రామికుడు, నిరంతరం దళితుల పట్ల అనేక పోరాటాలు చేస్తూ, అలుపెరుగని నాయకుడు దయాకర్ అని అన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. అంతకుముందు మాల మహానాడు మండల ప్రధాన కార్యదర్శి బైరం లింగన్న మాట్లాడుతూ.. జాతీయ అధ్యక్షులు డాక్టర్ అద్దంకి దయాకర్ సూచనల మేరకు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే రాజ్యాంగ రక్షణ యాత్ర ఏప్రిల్ రెండో తారీకు అలంపూర్ నుండి ప్రారంభించి ఏప్రిల్ 8వ తారీకున హైదరాబాదులో బహిరంగ సభ ద్వారా ముగుస్తుందన్నారు. రేపు మంచిర్యాలలో జరగబోయే రాజ్యాంగ రక్షణ యాత్రకు దళిత, గిరిజనులు, మైనారిటీలు, బహుజన ప్రజలు, మేధావులు, అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ సైనిక్ దళ్ మండల అధ్యక్షుడు అలుగునూరి నరేష్, మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు పెండెం రాజు ,జిల్లా కార్యదర్శి వేముల ప్రేమ్ సాగర్, సూరముల ప్రకాశం, మేదరి దేవవరం, రమణ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**ఖానాపూర్ రూరల్ ఏప్రిల్ 4 సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు చలివేంద్రాలను గురువారం ప్రారంభించి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఎండాకాలంను దృష్టిలో ఉంచుకుని ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాలలో ప్రజలకు అందుబాటులో త్రాగునీటి చలివేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సంతోష్ కౌన్సిలర్స్ నాయకులు సంతోష్,సురేష్ షబ్బీర్ పాషా మండలఅధ్యక్షులు,దయానంద్,పట్టణ అధ్యక్షులురమేష్, నాయకులు సత్యం,రవి,గంగా నరసయ్య, జహీర్ ఖాన్,గంగాధర్, సలీం ఖాన్, షౌకత్ పాషా,రాజేందర్,కమలాకర్, రమేష్, శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జహీర్,తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా ఎస్పీ సురేష్ కుమార్

**పెంచికల్పేట్ , ఏప్రిల్ 4 సూర్య మేజర్ న్యూస్**



పెంచికల్పేట్ మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ ఐ కొమురయ్య విలేకర్ల సమావేశంలో చింతల మానేపల్లిలోకి ప్రవేశించిన ఒక ఏనుగు ఇప్పటివరకు ఇద్దరి మృతికి కారణమైనట్టుగా జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ తెలియజేశారు. చింతలమానపల్లి,పెంచికల్ పెట్, దహెగాం , బెజ్జుర్ మండల చుట్టుపక్క గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఎవరు కూడా ఒంటరిగా చేను, పొలాల వైపు వెళ్లకూడదని తెలియజేశారు. ఒంటరిగా ఇండ్ల నుంచి ఎవరు బయటికి రాకూడదని తెలియజేశారు. భయాందోళనకు గురికావలసిన అవసరం లేదని తెలిపారు. అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక బృందాల ద్వారా ఏనుగు జాడ కోసం ప్రయత్నిస్తున్నట్టుగా తెలియజేశారు. అలాగే పలు సూచనలు హెచ్చరికలు జారీ చేసారు. ఏనుగు కనబడినచో దాన్ని వెంట పరుగెత్త కుండా దూరంగా ఉండి ఫారెస్ట్ అధికారులకు తెలియచేయాలి లేని యెడల దానికి చిరాకు పెడితే వెంట పడే అవకాశం ఉందని,కావున పొలంలో కాపలా కోసం పోయేవారు ఒంటరిగా పోకుండా ఉండాలని సూచించారు.

## జీవన్ జ్యోతి భీమా చెక్కు అందజేత

**కౌటాల ఏప్రిల్ 4 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ గ్రామీణ బ్యాంకు కౌటాల శాఖయందు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం కింద 436 రూపాయలు కట్టి అనారోగ్య కారణాల వలన మరణం పాలైన కౌటాల గ్రామానికి చెందిన శ్రీ ఆదె శ్యాంరావు భార్య ఆదె తారకు ఎస్బిఐ లైఫ్ సంస్థ ద్వారా వచ్చిన రెండు లక్షల రూపాయల బీమా పరిహారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యాంకుల సమన్వయ అధికారి (LDM- Lead District Manager ) శ్రీ హనుమంతరావు ద్వారా అందజేయడం జరిగింది. కౌటాల శాఖ యందు ఖాతాలు కలిగిన అర్హులైన ప్రతి ఒక్కరు ఇటువంటి బీమాను చేసుకోవడం వలన దురదృష్టవశాత్తు మరణం సంభవించిన యెడల వారికి బీమా సౌకర్యం ఉంటుందని అందరూ తప్పకుండా బీమా చేసుకోవాలని హనుమంతరావు గారు తెలియజేశారు. బ్యాంకు ద్వారా అందించబడే వివిధ ఇన్సూరెన్స్ పొదుపు పథకాలను అందరూ వినియోగించుకొని తద్వారా లభించే సౌకర్యాలను పొందగలరని, తమ తమ కష్టార్జితాలైన సొమ్మును ప్రైవేటు వ్యక్తుల దగ్గర కాకుండా



తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కౌటాల శాఖలో పొదుపు చేసుకోవడం వలన సక్రమమైన వడ్డీని అందివ్వడం జరుగుతుందని కౌటాల శాఖ మేనేజర్ నరసింహస్వామి తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కౌటాల శాఖ క్షేత్రాధికారి మనోహర్, అకౌంటెంట్ రాజేష్, క్యాషియర్లు గోపీ, భాస్కర్ , సీఎస్పీలు ప్రకాష్, మోరేశ్వర్, కౌటాల మండల ఆర్థిక అక్షరాస్యత కార్యాలయ ప్రతినిధి ప్రవీణ్, మాజీ ఉపసర్పంచ్ తిరుపతి, బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

## తాగడానికి నీళ్లు అందించాలి, విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలి

### - కోసు పటేల్ గూడలో నీటి కష్టాలు - కరెంట్ లేక చీకట్లో జీవనం, - ఇంటి పైన విద్యుత్ తీగలు -గిరిజన గోస - పట్టించుకోని నాయకులు,అధికారులు





**సిరికొండ ఏప్రిల్ 4 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలంలోని సుంకిడి గ్రామపంచాయతీ పరిధిలోని కోసు పటేల్ గూడలో అదివాసి గిరిజనులు



ఎదుర్కొంటున్న తాగునీటి కష్టాలు, విద్యుత్ సరఫరా లేక పడుతున్న ఇబ్బందులను దూరం చేయాలిని కోరుతున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న నీటి కష్టాలు విద్యుత్ సరఫరా వెంటనే తీర్చాలని తుండు దెబ్బ మండల అధ్యక్షుడు కుమరం యాదవ్ రావ్ అన్నారు. గురువారం సిరికొండ మండలంలోని కోసు పటేల్ గూడలో అయిన మాట్లాడుతూ గతం మూడు సంవత్సరాల క్రింద పాండుగూడ నుంచి విడిపోయిన గ్రామము కొత్తగా ఏర్పడిన కోసు పటేల్ గూడ గ్రామంలో తాగడానికి నీళ్ళు విద్యుత్ సరఫరా లేదు. ఏర్పడిన తర్వాత నుంచి వీరికి విద్యుత్ సరఫరా నీటి కష్టాలు ఇప్పటి వరుకు తీవ్ర నీటి విద్యుత్ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఏ ప్రభుత్వం అధికారులు కానీ పాలకులు అధికారంలో ఉన్న ఆదివాసిలను నీటి విద్యుత్ సౌకర్యం సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని పేర్కొన్నారు. ఓట్లు కోసమే ఆదివాసిలను వాడు కొంటున్నారనీ అన్నారు. కోసు పటేల్ గూడ గ్రామస్తులు రెండు కిలోమీటర్ల నడుచుకుంటూ వెళ్లి కాలినడకన నీరు నెత్తిమీద మోసు కురవడం చాలా కష్టంగా ఉందని అన్నారు. కనీసం మిషన్ భగీరథ నీళ్లు ఇప్పటి వరకు లేదు, విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నో సార్లులు విన్నవించినా మా కొత్త గ్రామాన్ని పట్టించుకున్న దాఖాలాలు లేవని, ఇంటి పైన విద్యుత్ తీగలు కర్రను సాయంగా పెట్టారు. గాలి ,వాన వచ్చిన ప్రమాదం పై అధికారులు వెంటనే అందుకోవాలని అన్నారు.

## దివ్యాంగ ఉద్యోగులకు ఎన్నికల విధులు నుంచి మినహాయించాలని ఈసికి లేఖ

**నిర్మల్,04ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్ :**

దివ్యాంగ ఉద్యోగులకు 2024 సార్వత్రిక ఎన్నికల విధులు నుంచి మినహాయింపు ఇవ్వాలని స్పందన దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఇసాక్ అలీ అన్నారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ వికలాంగులకు జిల్లాలోని దివ్యాంగ ఉద్యోగులు అనేక సమస్యలతో బాధలు పడుతున్నారని, అందుకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి మినహాయింపు కోసం లేఖ పంపినట్లు పేర్కొన్నారు.



## ప్రభుత్వ నిబంధనలు పాటించని రైస్ మిల్లులపై కఠిన చర్యలు

### - కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్



**నిర్మల్ ఏప్రిల్ 4, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ నిబంధనలు పాటించని రైస్ మిల్లులపై కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.గురువారం సోన్ మండలం గంజాల్‌లోని రైస్ మిల్లును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసారు. మిల్లింగ్ ప్రక్రియను, ధాన్యం నిల్వలు, శుభ్రతను పరిశీలించారు. మిల్లు కెపాసిటీ, లేబర్, రోజువారీ మిల్లింగ్ వంటి అంశాలను అధికారులను అడిగితెలుసుకున్నారు.రైస్ మిల్లర్లు నిబంధనలను తప్పనిసరి పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. మిల్లు లలో శుభ్రత పాటించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రతి మిల్లును తనిఖీలు నిర్వహించి నివేదికలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. నిబంధనలు అతిక్రమిస్తున్న మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఎస్ఓ నందిత, అధికారులు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

### అడిషనల్ కలెక్టర్ ఆదేశాలు

## కూడా బేఖాతర్ చేస్తున్న రెవిన్యూ సిబ్బంది

**బెల్లంపల్లి టౌన్, ఏప్రిల్ 4 సూర్య మెజార్ న్యూస్**

బెల్లంపల్లి ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసన వ్యక్తం చేసిన విద్యార్థి. స్థానిక ఎమ్మార్వో కార్యాలయములో పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల ధృవీకరణ పత్రాల కోసం చుక్కలు చూపిస్తున్నారు.పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్న బెల్లంపల్లి ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది. పలుకుబడి,డబ్బులు ఇచ్చిన వారికే ముందుగా సర్టిఫికెట్లు జారీ చేస్తున్న రెవెన్యూ సిబ్బంది.బెల్లంపల్లి అశోక్ నగర్‌కు చెందిన ప్రథమ్ పాండే కష్టపడి చదివి ఇంటర్ తెలంగాణా సోషల్ వెల్ఫేర్ (సీఓఐ) కాలేజీలో అర్హత రాత పరీక్ష రాసి ఉత్తీర్ణుడై అర్హత పరీక్షలో సీటు సాధించాడు.బెల్లంపల్లి ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ కులం,ఆదాయం,నివాసం ధృవీకరణ పత్రాల కోసం గత నాలుగు రోజుల నుండి తిరుగుతున్న పట్టించుకోవడంలేదని ఇట్టి విషయం ఆర్డీవో హరికృష్ణకు అడిషనల్ కలెక్టర్ రాహుల్ దృష్టికి తీసుకెళ్ళడమైనదని అయిన సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్,కంప్యూటర్ ఆపరేటర్ సాయి జాప్యం చేస్తున్నారన్నారు.బుధవారం సర్టిఫికెట్లు కాలేజీలో సమర్పించాల్సి ఉండగా సర్టిఫికెట్లు కాకపోవడంతో ఈనెల 6వ తేదీ వరకు అనుమతి తీసుకోవడమైనదని తెలిపారు.స్థానిక అధికారులు సరిగా స్పందించడం లేదని నేను కష్టపడి చదివినప్పటికీ కూడా సమయానికి ధృవీకరణ పత్రాలు సమర్పించకపోతే నా సీటు పోతుందని నా సీటు వేరే ఒకరికి అలాట్మెంట్ చేస్తారని అలా జరిగితే నాకు ఆత్మ హత్యే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఏ ఒక్క విద్యార్థికి ఇలాంటి పరిస్థితి ఎదురు కాకుండా చూడాలని కోరారు.



## రానున్న రెండు నెలలు పక్కా ప్రణాళిక తో తాగునీటి సరఫరా చేపట్టాలి

### - ప్రతీ గ్రామానికి త్రాగు నీటి సరఫరా కార్యాచరణ రూపకల్పన - గ్రామాలలోని ప్రజలు బావి దగ్గరకు రాకుండా వారి ఇంటివద్దే నీటిని సరఫరా చేయాలి

### - ప్రత్యేక అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్.



**ఆదిలాబాద్ ఏప్రిల్ 04 సూర్య మేజర్ న్యూస్**

త్రాగునీటి పర్యవేక్షణ అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక కార్యదర్శి ఐ , సి ఎ డి, అదిలాబాద్, నిర్మల్ జిల్లాలకు ప్రత్యేక అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్, త్రాగునీటి సరఫరా పై గురువారం సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్న సందర్భంగా అదిలాబాద్ కు విచ్చేసిన ప్రత్యేక అధికారికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా,ఐటిడిఏ పిఓ ఖుష్బూ గుప్తా.పూల మొక్క అందించి స్వాగతం పలికారు .గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో త్రాగునీటి సరఫరా పై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ప్రత్యేక అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ కలెక్టర్ రాజర్షి షా, ఐటిడిఏ పిఓ ఖుష్బూ గుప్తా , ట్రైనీ కలెక్టర్ వికాస్ మహతో, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో త్రాగునీటి సమస్య లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు.మండలాల వారిగా నియమించిన ప్రత్యేక అధికారులు రోజూ ఫీల్డ్‌లో ఉండి పర్యవేక్షించాలని సూచించారు, హబిటేషన్ వారిగా రోజుకు 4,5 గ్రామ పంచాయతీలను పరిశీలించి నీటి సమస్యకు గల కారణాలను తెలుసుకొని నివేదిక తయారుచేసి జిల్లా పాలనాధికారి దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే పరిష్కరించాలని అన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.మూడు రోజుల కొకసారి నీటి సరఫరా అవుతున్న హాబిటేషన్ ల వివరాలు సమర్పించాలని ఆన్నారు.ముఖ్యంగా నీటి సమస్య ఎక్కువగా ఉన్నచోట ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయాలని, అదిలాబాద్ రూరల్, తాంసి, తలమడుగు, ఇంద్రవెల్లి, బోథ్, బజార్ హత్నూర్, తదితర మండలాల్లో సమస్య ఎక్కువగా ఉన్నచోట ప్రత్యేక శ్రద్ధ వహించి,పంచాయితి అధికారి, డి ఎల్ పి ఒ, ఎంపిడివో, ఎంపి ఓ, పంచాయితి కార్యదర్శి ప్రతీ రోజు ఫీల్డ్ లో ఉండి ప్రతి రోజు అక్కడి నీటి సమస్య ను గుర్తించి డైరీ లో వ్రాయాలని తెలిపారు, బోర్ వెల్స్, మిషన్ భగీరథ నీరు,ఇంట్రా, పైప్ లైన్,సంబందించి రిపేర్ వర్క్స్, మేజర్ ప్రాబ్లమ్స్ తదితర అంశాలపై అంచనాల ప్రతిపాదనలను సోమవారం లోగా పంపాలని, గ్రామాల్లో ప్రజలు ఎవరు కూడా బావి దగ్గరకు వెల్లి నీరు తీసుకోకూడదని ట్యాంకర్ల ద్వారా ఇంటింటికి వెల్లి నీటిని సరఫరా చేయాలని పేర్కొన్నారు.ఈ సమీక్ష సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## చికిత్స పొందుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి

### - ఆసుపత్రిలో విద్యార్థులను పరామర్శించిన డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు



**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 4, సూర్య మేజర్ న్యూస్**

నర్సాపూర్ జి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఫుడ్ పాయిజన్ తో అస్వస్థకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీహరిరావు గురువారం పరామర్శించారు వైద్యులతో మాట్లాడారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం నర్సాపూర్ (జి) మండల కేంద్రంలో చికిత్స పొందుతున్న విద్యార్థులు పరామర్శించారు. అక్కడి నుంచి పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. ఇలాంటి ఆందోళన చెందవద్దని విద్యార్థులు వారి తల్లిదండ్రులకు సూచించారు.

### ఇన్చార్జి మంత్రి సీతక్కతో మాట్లాడిన శ్రీహరి రావు

నర్సాపూర్ జి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో అస్వస్థకు గురైన విద్యార్థుల పరిస్థితిని ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు ఫోన్ ద్వారా డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు ఫోన్లో మాట్లాడారు. దగ్గరుండి విద్యార్థులకు చికిత్సలు అందించేలా చూడాలని మంత్రి సీతక్క శ్రీహరి రావుకు సూచించారు.

## ఫుడ్ పాయిజన్ వల్ల అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ ఏప్రిల్ 4, సూర్య మేజర్ న్యూస్**

నర్సాపూర్ మండల కేంద్రంలోనీ కేజీబీవీ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురైన విద్యార్థులను నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఏరియా హాస్పిటల్‌లో పరామర్శించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి . తక్షణమే దీనికి కారకులైన సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని డి ఈ ఓ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ దత్తాత్రేయ పాద వల్లభ శ్రీ నృసింహ సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి

**నిర్మల్ ఏప్రిల్ 4 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని దత్తాత్రేయ నగర్‌లో శ్రీ యంత్రోధారక ఆంజనేయ స్వామి విగ్రహ శివ పంచాయతన శ్రీశ్రీశ్రీ దత్తాత్రేయ పాద వల్లభ శ్రీ నృసింహ సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పాల్గొన్నారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఆలయ పునర్నిర్మాణం కొరకు 65 లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు తెలిపారు. వీరితోపాటు ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లోల్ల మురళీధర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ గంద్ర ఈశ్వర్,ఆత్మ చైర్మన్ గంగారెడ్డి,కాలగిరి గంగారెడ్డి, జీవన్ రెడ్డి జెడ్పిటిసి,నాలం శ్రీనివాస్ ,పాకాల రామచంద్ర కౌన్సిలర్ కే శ్రీధర్ తదితరులు ఉన్నారు.



సూర్య www.suryaa.com
శుక్రవారం 05 ఏప్రిల్ 2024

# సైబర్ నేరాల కట్టడికి ప్రత్యేక చర్యలు.ఎస్పీ గౌస్ ఆలం

## - ప్రతి పోలీస్ స్టేషన్ కు ఒక సైబర్ వారియర్



**ఆదిలాబాద్ ఏప్రిల్ 04 సూర్య మేజర్ న్యూస్**

జిల్లావ్యాప్తంగా ఫైబర్ నేరాలను ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో సైబర్ వారియర్స్ ను నియమిస్తూ వారికి కి ప్రత్యేకంగా ఒక సెల్ ఫోన్ సిమ్ కార్డ్ అందజేసి సైబర్



బాధితులకు అండగా ఉండాలని తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ క్రైమ్ బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్లో ఒక్కొక్కరి చొప్పున సైబర్ వారియర్స్ ను నియమిస్తున్నట్లు తెలిపారు.సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 ఫోన్ నెంబర్ కు గాని, ఎన్ సీఆర్ బి పోర్టల్ లో గాని, దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ గాని సంప్రదించాలని సూచించారు. సైబర్ నేరం ద్వారా మోసపోయిన డబ్బును త్వరగా ఇప్పించే విధంగా నూతన పద్ధతిని సైబర్ వారియర్స్ కు తెలియజేయడం జరిగిందని,ఆయన అన్నారు. పూర్తి అవగాహనతో కోర్టు ద్వారా వీలైనంత త్వరగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. ఇదివరకే సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపోయిన వ్యక్తులు ఎవరన్నా ఉంటే వారి డబ్బు బ్యాంకులో ఫ్రీజ్ అయి ఉన్నట్లయితే సైబర్ వారియర్స్ వీలైనంత త్వరగా డబ్బులు తిరిగి వచ్చే విధంగా కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆపరేషన్ బి సురేందర్రావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ పి. ప్రసాద్, సైబర్ సెల్ ఇంచార్జ్ సింగజ్ వార్ సంజీవ్ కుమార్, ఎం ఏ రియాజ్, జిల్లా సైబర్ సెల్ వారియర్స్ పాల్గొన్నారు.

# చట్టాల పైన అవగాహన సదస్సు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 4 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

బాలికలు మహిళల రక్షణ కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని ఆసిఫాబాద్ షీటీం ఇంచార్జ్ సునీత పాఠశాల విద్యార్థినులతో అన్నారు.జిల్లా ఎస్పీ కే.సురేష్ కుమార్ అదనపు ఎస్పీ (అడ్మిన్) ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు కేజీబీవీ.పాఠశాల మోడీ గ్రామము కెరమెరి మండల్ షీటీం అవగాహన సదస్స నిర్వహించారు.ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ విద్యార్థినులు, మహిళలపై హింస , ఈవ్టీజింగ్ , సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని సూచించారు. అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. షీ టీం ఆసిఫాబాద్ 8712670564కు సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాజమాన్యం,షీ టీం సభ్యులు, శ్రీలత స్వప్న పాల్గొన్నారు.



# ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు భరోసా కల్పిస్తూ పోలీస్ కవాతు

## -అడిషనల్ ఎస్పి ప్రభాకర్ రావు,



**వాంకిడి, మార్చి 4,సూర్య మేజర్ న్యూస్,**

ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతీ ఒక్కరు నిర్భయంగా ఓటును వినియోగించుకోవాలని ఆడిషనల్ ఎస్పి ప్రభాకర్ రావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గురువారం మండలంలోని ఖమాన గ్రామంలో సీఆర్పిఫ్ బృందాలతో నిర్వహించిన కవాతులో డీఎస్పీ సదయ్యతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు లేని వారు ముఖ్యంగా 18 ఏళ్లు నిండిన యువతి. యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని. సూచించారు. శాంతియుత వాతావరణంలో ఓటు వినియోగించుకునేందుకు పోలీస్ వారి ఆధ్వర్యంలో భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రజల్లో భయం పోగొట్టాలనే ఉద్దేశ్యంతో గ్రామంలో కవాతు నిర్వహించామని తెలిపారు. లా అండ్ ఆర్డర్ కు అఘాతం కలిగించకుండా ఎన్నికలు ప్రశాంతంగా సాగేలా సహకరించాలని కోరారు. ఎన్నికల వేల ఎవరైన డబ్బులు పంచడం, సంఘ సమావేశాలు నిర్వహించి ప్రలోభాలకు గురిచేయడం వంటి సంఘటనలు చోటు చేసుకుంటే నేరుగా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందిన 10 నిమిషాల్లో ఘటన స్థలానికి చేరుకుని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అల్లర్లు సృష్టించిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి, ప్రధాన రహదారి గుండా కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఎస్సైలు సాగర్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో నలుగురు అరెస్టు



**నెన్నెల,ఏప్రిల్ 4 సూర్య మేజన్ న్యూస్**

నెన్నెల మండలం కోనంపేట గ్రామానికి చెందిన దుర్గం రాజారాం ఇంట్లో చోరీకి పాల్పడిన నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్ వివరాలను వెల్లడించారు. 30 వేల నగదు, మొబైల్ ఫోను దొంగిలించినట్లు పేర్కొన్నారు. మొబైల్ ఫోన్లో వారి సిమ్ వేయగా సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసులు పట్టుకున్నారు.మాడే సుగుణాకర్,దుర్గం రాజాబాబు,గొల్లపల్లి మల్లేష్,రామ్ టెంకి బన్నీలను అరెస్టు చేశారు.దొంగతనాలకు ఎవరు పాల్పడిన ఇప్పుడు ఉన్న పరిజ్ఞానంతో తప్పించుకోలేరని అందుకే చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన వారు అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నెన్నెల ఎస్సై పోలీస్ కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పూలే దంపతుల విగ్రహావిష్కరణ



**వాంకిడి, మార్చి 4,సూర్య మేజర్ న్యూస్,**

మండలంలోని ఎనోలి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథులుగా పూలాజీ బాబా ముఖ్య సంస్థాన్ పాట్నాపూర్ అధ్యక్షుడు ఇంగ్లె కేశవ్రావు, కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జి శ్యామ్నాయక్ పాల్గొని మాట్లాడారు. మహాత్మ పూలే దంపతులు సంఘ సంస్కర్తలుగా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అనగారిన వర్గాల అభ్యున్నతికి వారు చేసిన పోరాటాలు, త్యాగాలు గొప్పవని తెలిపారు. ప్రతీ ఒక్కరు వారి ఆలోచన విధానాలకు, ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. విద్యాతోనే అనగారిన వర్గాల, మహిళల అభివృద్ధి సాధ్యపడుతుందని ఆనాడే గుర్తించి అనేక పాఠశాలలు ప్రారంభించిన మహోన్నత వ్యక్తులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుర్నులె నారాయణ, మాలి సంఘం మండల అధ్యక్షుడు వడ్డె బాబురావు, నాయకులు గుర్నులె మెంగాజీ, దుర్గం ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణాపూర్ కు చెందిన ఆకినపల్లి రుత్విక కు రవీంద్రభారతిలో నంది ప్రతిభ పురస్కారం

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 04, సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ కు చెందిన ఆకినపల్లి రుత్వికను హైదరబాద్ లోని రవీంద్ర భారతిలో నంది ప్రతిభ పురస్కార్ అవార్డు తో సత్కరించారు, సాహిత్య రంగంలో మంచి ప్రతిభను కనబరుస్తూ, గుర్తింపు పొందినందుకుగాను నంది ప్రతిభ పురస్కారం ఆకినపల్లి రుత్విక (సుమలత)కు వరించింది.. వివిధ రంగాల్లో సేవలందిస్తున్న, రాణిస్తున్న ప్రతిభా వంతులకు నంది పురస్కార అవార్డు 2024 అందిస్తున్నారు. ఇందులో భాగంగా సాహిత్య రంగంలో విశేషమైన గుర్తింపు పొందినందుకు గాను హైదరాబాద్ రవీంద్రభారతిలో శిఖర ఆర్ట్స్ వారి ఆధ్వర్యంలో సోమవారం రోజు ప్రముఖ సినీ కథ రచయిత దర్శకులు జీ కే భారవి, మరికంటి భవాని రెడ్డి అధికార ప్రతినిధి మల్లికు, డాక్టర్ చిదానంద కుమారి నాట్య గురువు అడ్వకేట్ చేతుల మీదుగా నంది ప్రతిభ పురస్కార అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆకినపల్లి రుత్విక(సుమలత) మాట్లాడుతూ ఈ అవార్డు నాకు ఇచ్చినందుకు గాను చాలా సంతోషంగా ఉందని, ఇంకా మున్ముందు సాహిత్య రంగంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు మంచి అవకాశం కల్పించినందుకు శిఖర ఆర్ట్స్ వారికి అలాగే ప్రోగ్రాం డైరెక్టర్ ఉప్పులేటి నరేష్కి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.







## జూన్ 30 వరకు ప్రణాళికబద్ధంగా నిరంతరాయంగా త్రాగునీటి సరఫరాకు చర్యలు

**- ప్రత్యేక కార్యదర్శి, కార్మికశాఖ సంచాలకులు కృష్ణఆదిత్య**

.మొదటి పేజీ తరువాయి



గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో గ్రామస్థాయి ప్రణాళిక రూపొందించి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి ఇంటితో పాటు మారుమూల గ్రామాలకు సైతం నిరంతరం త్రాగునీరు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ((గ్రామపంచాయతీలోని బోర్‌వెల్‌లు, మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ల ద్వారా ప్రతి రోజు నీటిని సరఫరా చేయాలని, బోర్‌వెల్‌ల పనితీరు, పైప్‌లైన్ల లీకేజీలపై నిరంతరం పర్యవేక్షించాలని, ఓ. హెచ్.ఎస్.ఆర్. ట్యాంక్‌ల ద్వారా నీటి సరఫరాను పరిశీలించాలని తెలిపారు. వేసవి అయినందన త్రాగునీటి సరఫరాపై క్షేతస్థాయిలో పర్యవేక్షించాలని, నల్లా కనెక్షన్లు, బోర్‌వెల్‌ల ద్వారా నీటిని సరఫరా చేయలేని ప్రాంతాలను గుర్తించి ప్రత్యామ్నాయ మార్గాలు, వాటర్ ట్యాంకర్ల ద్వారా త్రాగునీటిని సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. పైప్‌లైన్ల లీకేజీ సమస్యలు, బోర్‌వెల్‌ల మరమ్మత్తులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి నీటి సరఫరాను పున:రుద్ధరించేలా త్వరితగతిన పనులు చేపట్టాలని తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలోని 6 మున్సిపాలిటీలు, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని అడ ప్రాజెక్టు పరిధిలోని 3 మున్సిపాలిటీలకు నీటి తరలింపుకు చర్యలు చేపట్టడంతో పాటు విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. బోరుబావులలో నీటిని పరీక్షించి త్రాగేందుకు అనువుగా ఉన్నట్లయితే సంబంధిత అధికారులతో పునబీపరిశీలించి సరఫరాకు చర్యలు చేపట్టాలని తెలిపారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపాలిటీలు, 10 మండలాలకు ప్రతి రోజు 45 ఎం.ఎల్.డి. నీటి సరఫరా అవసరం మేరకు చేయాలని, తిర్యాణి, లింగాపూర్, సిర్పూర్ (యు) మండలాలలో త్రాగునీటిని అందించేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించాలని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రత అధికం అవుతున్న నేపథ్యంలో ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వచ్చే 33 నెలలు స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులను వినియోగించుకొని కార్యచరణ ప్రకారంగా ప్రతి ఇంటికి అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలలోని త్రాగునీటి అవసరాలు, నీటి నిల్వలు, సమస్యలు, చేపట్టిన పరిషారాలపై ప్రతి రోజు నివేదిక అందించాలని, ప్రజలందరికీ సరిపడా త్రాగునీటిని అందించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వేసవికాలంలో త్రాగునీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి రోజు జిల్లా యంత్రాంగం అందుబాటులో ఉంటూ నీటి సరఫరాపై పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు





## వేసవికాలం పూర్తయ్యే వరకు నిరంతర త్రాగునీటి సరఫరాకు చర్యలు

**- ప్రత్యేక కార్యదర్శి, కార్మికశాఖ సంచాలకులు కృష్ణఆదిత్య**

.మొదటి పేజీ తరువాయి

మున్సిపాలిటీల పరిధిలోని ఓ.హెచ్.ఎస్.ఆర్.ట్యాంకులు, పవర్



బోర్స్ పాయింట్ల ద్వారా సరిపడా నీటిని అందించడంతో పాటు ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించి నీటి పరీక్షించి త్రాగేందుకు ఉపయోగపడే వాటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు సమన్వయంతో స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులను గుర్తించి, పరీక్షించి త్రాగేందుకు ఉపయోగపడే నీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులుసమన్వయంతో గ్రామస్థాయి ప్రణాళిక రూపొందించి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి ఇంటితో పాటు మారుమూల గ్రామాలకు సైతం నిరంతరం త్రాగునీరు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామపంచాయతీలోని బోర్వెల్లు,మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ల ద్వారా ప్రతి రోజు నీటిని సరఫరా చేయాలని, బోర్వెల్ల పనితీరు, పైప్లైన్ల లీకేజీలపై నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. నల్లా కనెక్షన్లు, బోర్వెల్ల ద్వారా నీటిని సరఫరా చేయలేని ప్రాంతాలను గుర్తించి ప్రత్యామ్నాయ మార్గాలు, వాటర్ ట్యాంకర్ల ద్వారా త్రాగునీటిని సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. పైప్లైన్ల లీకేజీ సమస్యలు, బోర్వెల్ మరమ్మత్తులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి నీటి సరఫరాను పునఃరుద్ధరించేలా త్వరితగతిన పనులు చేపట్టాలని తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలోని 6 మున్సిపాలిటీలు, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని అడ ప్రాజెక్టు పరిధిలోని 3 మున్సిపాలిటీలకు నీటి తరలింపుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రత అధికం అవుతున్న నేపథ్యంలో ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వచ్చే 3 నెలలు ప్రతి ఇంటికి అందించేలా కార్యచరణ రూపొందించాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామానికి వేసవి కార్యచరణ అమలులో భాగంగా అవసరం ఉన్న ప్రాంతాలలో బోర్వెల్లు అద్దె తీసుకొని నీటి సరఫరాకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మిషన్ భగీరథ గ్రిడ్ నుండి సరఫరా అయ్యే త్రాగునీటిపై ప్రతి రోజు పర్యవేక్షించడం జరుగుతుందని, నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించేందుకు పూర్తి చర్యలతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మంచిర్యాల జిల్లా పరిధిలో ఎల్లంపల్లి ప్రాజెక్టు, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని అడ ప్రాజెక్టు, నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టు ద్వారా త్రాగునీరు సరఫరా అవుతుందని తెలిపారు. త్రాగేందుకు అనువుగా ఉండే వ్యవసాయ బోరుబావులను గుర్తించి నీటి అవసరాలను తీర్చేందుకు గాను నీటిని పరీక్షించి అనువుగా ఉన్నట్లయితే ప్రత్యామ్నాయంగా సరఫరా చేసేందుకు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. జిల్లాలోని 16 మండలాలో గల 640 మారుమూల గ్రామాలకు గాను 637 గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారానీటిని అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఎస్పీ సురేష్ కుమార్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 4 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

ఆసిఫాబాద్ జిల్లా లోని చింతల మానేపల్లిలోకి ప్రవేశించిన ఒక ఏనుగు ఇప్పటివరకు ఇద్దరి మృతి కి కారణమైనట్టుగా జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ తెలిపారు.చింతలమానపల్లి, పెంచికాల్ పెట్, దహెగాం బెజ్జూర్ మండల చుట్టుపక్క గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఎవరు కూడా ఒంటరిగా చేను, పొలాల వైపు వెళ్లకూడదని తెలియజేశారు. ఒంటరిగా ఇండ్ల నుంచి ఎవరు బయటికి రాకూడదని తెలియజేశారు. భయాందోళనకు గురికావలసిన అవసరం లేదని తెలిపారు.అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక బృందాల ద్వారా ఏనుగు జాడ కోసం ప్రయత్నిస్తున్నట్టుగా తెలియజేశారు.

## శిశుమందిర్ పాఠశాల అభివృద్ధికి విరాళం అందజేత



**భైంసా,ఏప్రిల్ 04,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల అభివృద్ధి కొరకు బైంసా పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ మహిపాల్ రూ.50వేల రూపాయలను విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా వారిని పాఠశాల కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు ప్యాట లక్ష్మణ్,కార్యదర్శులు పుప్పాల పీరాజీ,సంకుల ప్రముఖ్ పురస్తు గోపాల్ కిషన్,పాఠశాల ప్రధానాచార్యులు ఈర్ల హన్మండ్లు, తదితరులు పాల్గొన్నారు.

## మాయమవుతున్న గుట్టలు ... దర్జాగా మొరం తవ్వకాలు

**నేరడిగొండ ఏప్రిల్ 4,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని తర్ణం. బి మంగలముట గ్రామంలో అటవీ భూమిని అక్రమంగా మొరం తవ్వి కాంట్రాక్టర్లు అడవిని అంతమందిస్తున్నారు.అక్రమంగా మొరం తవ్వకాలు జరుగుతున్నాయని మండల అధికారులకు సమాచారం ఇవ్వగా ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం గ్రామస్తులు వింతగా చెప్పుకొచ్చారు. మరి అంతగా అటవీ భూమిని తవ్వకాలు చేస్తుంటే ఫారెస్ట్ అధికారులు ఏం చేస్తున్నట్లు అని ప్రజలు గుసగుసలాడుతున్నారు.మరి ఫారెస్ట్ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహారిస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. అలాగే రెవెన్యూ అధికారులు కూడా చూసి చూడనట్టుగా ఉన్నారని గ్రామస్తులనుకుంటున్నారు. దర్జాగా పట్టపగలే మొరం తవ్వకాలు చేస్తున్నారంటే అధికారుల అండతోటే జరుగుతుందన్నట్టు అనుమానాలు రేకేస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒకపక్క రెవెన్యూ ,మరో పక్క అటవీ శాఖ అధికారులకు తెలిసిన తెలియంట్టుగానే మొరం తవ్వకాలు జరుగుతున్నాయి అటవీశాఖ పై అధికారులు అడవులను కాపాడాలని చెపుతున్న మారుమూల అటవీ ప్రాంతాలలో చెట్లు గుట్టలు మాయమవుతున్నాయని అంటున్నారు .బావి తరాలకు కనిపించకుండా పోతాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా జరుగుతున్న మొరం తవ్వకాలు గుట్టలను కాపాడాలని కోరుతున్నారు.



సూర్య www.suryaa.com

శుక్రవారం 05 ఏప్రిల్ 2024

### ఎన్నికలలో అర్హత గల ప్రతి ఒక్కరు

# ఓటు హక్కు వినియోగించుకోవాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్**



**మంచిర్యాల,04, ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్ :**
లోకసభ ఎన్నికలలో పోలింగ్ రోజున అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్తో కలిసి స్వీప్ కోర్ కమిటీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లోక్సభ ఎన్నికలు-2024లో భాగంగా మే 13వ తేదీన జరుగనున్న పోలింగ్లో 18 సం॥ల వయస్సు అర్హత ఉండి ఓటరు జాబితాలో పేరు గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ నెల 15వ తేదీన వరకు నూతన ఓటరు నమోదు చేయడం జరుగుతుందని, పాఠశాలలు, కళాశాలలలో 348 మంది క్యాంపస్ అంబాసిడర్స్ ద్వారా నూతన ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఎన్నికలలో పోలింగ్ నమోదు శాతాన్ని పెంపొందించేలా జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం,అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వయోవృద్ధులు,యువ ఓటర్లకు ఓటు ఆవశ్యకతను వివరించి ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్యపరచాలని తెలిపారు. కళాశాలల్లో మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, దాదాపు 50 వేల సంకల్ప్ పత్రాలను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందని, ఓటు హక్కు వినియోగంపై సెక్స్ వర్కర్లు, ట్రాన్స్జెండర్లు, కార్మికులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఓటింగ్ శాతాన్ని పెంపొందించడంలో భాగంగా రంగోలి పోటీలను నిర్వహించడం జరిగిందని, ఓటరు ప్రతిజ్ఞ ద్వారా ఓటు ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగిందని తెలిపారు. స్వీప్ యాక్టివిటీస్లో భాగంగా 5కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించి అధికారులు, యువతీ, యువకులు, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ఓటు విలువపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. గ్రామపంచాయతీల పరిధిలోని ఓటింగ్ శాతం తక్కువగా నమోదైన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక కార్యక్రమాల ద్వారా పోలింగ్ శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగ్స్, ఎల్.ఈ.డి. వాహనాలు, సెల్ఫీ బూత్లు, కరపత్రాలు, సోషల్ మీడియా, పత్రికలు, ఛానళ్ళు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత, ప్రచార వాహనాల ద్వారా జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 1, 2024 వరకు 18 సం.లు వయస్సు నిండే ప్రతి ఒక్కరు ఏప్రిల్ 15వ తేదీ లోగా తమ వివరాలు నమోదు చేసుకొని నూతన ఓటరు కార్డు పొందాలని తెలిపారు. ఎన్నికలలో ఎలాంటి కుల, మత, వర్గ, ప్రాంతాల వివక్ష లేకుండా, ప్రలోభాలకు గురి కాకుండా పోలింగ్ రోజున నిస్పక్షపాతంగా,నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. అర్హత గల ఓటర్లు తాము ఓటు వేయడమే కాకుండా తమ పరిసర ప్రాంతాల వారు, బంధువులు, స్నేహితులు ఓటు హక్కు వినియోగించుకునే అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా గ్రామపంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శైలజ, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా.జి.సి. సుబ్బారాయుడు,జిల్లా సంక్షేమాధికారి కె. చిన్నయ్య, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్లు, పరిశ్రమాల శాఖ జి.ఎం.,జిల్లా క్రీడా యువజన శాఖ అధికారి,ఎన్నికల తహశిల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా ప్రజలు సహకరించాలి

**- జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 4 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**
వచ్చే పార్లమెంట్ ఎన్నికల ఎలాంటి అల్లర్లు, వర్గ బేధాలు లేకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలని జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు అన్నారు. బుధవారం ఉదయం 11గంటలకు వాంకిడి మండలంలోని ఖమాన గ్రామంలో డిఎస్పీ సదయ్య, వాంకిడి సీఐ శ్రీనివాస్. ఎస్ఐలు సాగర్ , రాములు, సీఆర్పిఎఫ్ దళాలతో కలసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.. భారత్



ఎలక్షన్ కమిషన్ సూచించిన గైడెన్స్ ప్రకారం ప్రతి ఒక్కరూ విధులు నిర్వహించాలని. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు.ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు



సృష్టించాలని చూస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల వేళ ఎలాంటి అనుమతులు లేకుండా దేవాలయాలు. మాజిద్. చర్చిలు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు. కార్యాలయంలో గోడపై ఎన్నికల ప్రచారం చేయరాదని. ఎన్నికల సమయంలో ఆయా పార్టీల నాయకులు ఇచ్చే మద్యం. డబ్బులు ప్రలోభాలకు ప్రజలు గురికావద్దని. ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఆనంతరం ఖమాన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 04, సూర్య మేజర్ న్యూస్.**
రామకృష్ణాపూర్ సీనియర్ జర్నలిస్ట్ దుస్స శివప్రసాద్ ప్రథమ కుమారుడు శశాంక్ ప్రహర్ష వివాహం ఫిలియాతో గురువారం ఆర్కే సి ఓ ఎ క్లబ్లో జరిగింది, చెన్నూరు నియోజవర్గం శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి గురువారం ఉదయం 9 గంటలకు దుస్స శివప్రసాద్ కుమారుడి వివాహానికి ముందస్తుగా వారి స్వగృహ కి విచ్చేసి కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి వెళ్లారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



### భారతీయ జనతా పార్టీలో

# వివిధ పార్టీల నాయకులు చేరిక



**బెల్లంపల్లి, ఏప్రిల్ 4, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి మండలం సోమగూడెం గ్రామ పంచాయతీ సంబంధించిన వివిధ పార్టీల నాయకులు బీజేపీ బెల్లంపల్లి మండల అధ్యక్షులు బుడిమే విజయ్ కుమార్ అధ్యక్షతన మీనుగు రమేష్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు వేరబెల్లి రఘునాథ్ మరియు పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ వారికి కండువకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మోడీ పరిపాలనకు ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలియజేసారు. రానున్న రోజుల్లో తెలంగాణాలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుకు తమ సాయశక్తుల అంకిత భావంతో పార్టీ అధికారంలోకి వచ్చే దిశగా పనిచేస్తామని వారు తెలియజేసారు. పార్టీలో చేరిన వారిలో మీనుగు రమేష్, గాధర్ల నగేష్, ఆరెపల్లి కొమురయ్య, సింగతి భాస్కర్, బోడకుంట శ్రీకాంత్, సుంకరి శ్రీకాంత్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రటరీ రజనీష్ జైన్,పట్టి వెంకట కృష్ణ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సరఫరా సమర్థవంతంగా నిర్వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 4 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**
త్రాగునీటి సరఫరా కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం మాణిక్ గూడ గ్రామపంచాయతీ పరిధిలో త్రాగునీటి సరఫరా నిర్వహణను డివిజనల్ పంచాయతీ అధికారి అహ్మద్ ఒమర్ హుస్సేన్, డిప్యూటీ ఈ. ఈ. మతీన్ అహ్మద్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలం పూర్తయ్యే వరకు ప్రతి ఇంటికి సరిపడా త్రాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో నల్ల కలెక్షన్లు, బోర్ వెల్ ల ద్వారా నీటిని అందించడం జరుగుతుందని, నీటి వనరులు అందుబాటులో లేని మారుమూల ప్రాంతాలకు నీటి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఇంటికి త్రాగునీరు అందించడంతోపాటు అంగన్ వాడి కేంద్రాలకు నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో త్రాగునీటి సరఫరా, సమస్యలు, చేపట్టిన పరిష్కారాలపై ప్రతిరోజు నివేదిక అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఏ. ఈ. ఈ. లు, పంచాయితీ కార్యదర్శి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## బెల్లంపల్లిలో భారత్ అబ్బాయి .. లండన్ అమ్మాయి ల వివాహం



**బెల్లంపల్లి, ఏప్రిల్ 04, సూర్య మేజర్ న్యూస్:** సరిహద్దులను చెరిపేసిన ప్రేమ వివాహం బెల్లంపల్లి మండలం పాత బెల్లంపల్లి గ్రామానికి చెందిన కర్రే చంద్రయ్య, సరోజల చిన్న కుమారుడు రాజు గత మూడేళ్ల క్రితం లండన్ వెళ్లి అక్కడ వ్యాపారం చేస్తున్నారు. అదే సమయంలో లండన్ కు చెందిన దయానాతో పరిచయం ప్రేమగా మారింది. దీంతో వారి ప్రేమను ఇరు వర్గాల కుటుంబ సభ్యులు అంగీకరించారు. లండన్ కు చెందిన దయానాకు భారత సాంప్రదాయాల్లో వివాహం చేసుకోవాలన్న ఆలోచన బలంగా ఉండడంతో వీరిద్దరూ భారత్ లోనే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఆచార సంప్రదాయాల ప్రకారం వేదమంత్రాలు నడుమ గురువారం రోజున ఈ జంట ఒకటయ్యారు. బెల్లంపల్లి పట్టణంలోని కాల్ టెక్స్ ఏ ఆర్ కన్వెన్షన్ హాల్లో పెళ్లి వేడుకలను సాంప్రదాయాల ప్రకారంగా జరిపించారు. లండన్ నుంచి వధువు తల్లిదండ్రులు రావడానికి అందుబాటులో లేని కారణంగా వరుడి బావ అయిన బెల్లంపల్లి మండలం చిన్న బోధకు చెందిన జర్నలిస్ట్ ముత్త వెంకటేష్, లావణ్య దంపతులు కన్యాదానం చేసి తల్లిదండ్రుల వాత్సల్యాన్ని పంచారు. ఈ వివాహ వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరు ప్రశంసించారు నూతన దంపతులను ఆశీర్వదించారు.

## కన్నుల పండుగగా శ్రీ రాధాకృష్ణుల విగ్రహ ప్రతిష్ఠాపన

**చింతలమానేపల్లి ,ఏప్రిల్ 04 సూర్య మేజర్ న్యూస్** మండలంలోని కర్జి వెల్లి గ్రామంలోని ఓంకార ఆశ్రమలో మూడు రోజులపాటు కన్నుల పండుగ శ్రీ రాధాకృష్ణుల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం జరిగింది. గురువారం రాధాకృష్ణ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించి, హోమము ప్రత్యేక పూజ కార్యక్రమంలో నిర్వహించారు. శ్రీ విష్ణు సేవా నందగిరి స్వామి, నారాయణానందగిరి స్వామి, జగదీశ్వర నందగిరి స్వామి, విష్ణు దేవానంద సరస్వతి స్వామి, సదాశివ నంద స్వామి, అభేదానంద స్వామి, సత్య మౌలిక మాతాజీ, స్వామి శివరామకృష్ణ బ్రహ్మచారి, కరీంనగర్ గీతా మందిర ఆశ్రమ పండితుల బృందం రామచంద్ర శాస్త్రి గార్ల ఆధ్వర్యంలో ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించి వేద మంత్రోచ్ఛరణలు, డప్పు వాయిద్యాలు, నృత్యాల నడుమ ఈ కార్యక్రమాన్ని మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించారు మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజలతో పాటు వివిధ మండలాల ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.



## అత్యవసర సేవా శాఖల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం

**- పోస్టల్ బ్యాలెట్ కోసం ఏప్రిల్ 15 లోగా ఉద్యోగుల వివరాలతో కూడిన దరఖాస్తు సమర్పించాలి - సంబంధిత శాఖల నోడల్ అధికారులు దరఖాస్తు ఫారం పై సంతకం - లేటెస్ట్ ఏపిక్ కార్డ్ వివరాలతో సమర్పించాలి - అదిలాబాద్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ ఏప్రిల్ 04 సూర్య మేజర్ న్యూస్** ఎసెన్షియల్ సర్వీస్(ఏ వి ఈ ఎస్ ) ఉద్యోగులకు ఎలక్షన్ కమిషన్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు వెసులుబాటు కల్పించినందున ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని అదిలాబాద్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ తెలిపారు. గురువారం జిల్లా పాలనాధికారి తన ఛాంబర్‌లో సంబంధిత నోడల్ అధికారులతో పోస్టల్ బ్యాలెట్ పై సమావేశం



నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎసెన్షియల్ సర్వీస్ ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఇండియన్ రైల్వేస్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో, విద్యుత్ శాఖ, ఆరోగ్యం కుటుంబ సంక్షేమ శాఖ, రాష్ట్ర రవాణా సంస్థ, ఆహారం , పౌరసరఫరాల శాఖ, ఎస్ ఎన్ ఎల్, అగ్నిమాపక సేవ ఉద్యోగులు, పోల్ డే కవరేజ్ కోసం ఈసీఐ ద్వారా అధికారం పొందిన మీడియా మిత్రులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే సౌకర్యం కల్పించడం జరిగిందని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే ఎసెన్షియల్ సర్వీస్ ఉద్యోగులు ఫారం 12డి తీసుకొని వాటిని నింపి సంబంధిత శాఖల నోడల్ అధికారుల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అట్టి దరఖాస్తులను సంబంధిత శాఖల నోడల్ అధికారులు ఏప్రిల్ 15లోగా సమర్పించాలని అన్నారు. అదిలాబాద్, బోథ్ సెగ్మెంట్స్ ఎసెన్షియల్ సర్వీసెస్ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సంబంధాల అధికారి తిరుమల, జిల్లా వైద్యాధికారి నరేందర్, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి హరీంద్ర కుమార్, జిల్లా సివిల్ సప్లై కిరణ్ కుమార్, డీఎం సుధారాణి, ఫైర్ ఆఫీసర్ కృష్ణ మూర్తి, జనరల్ మేనేజర్ దేవదాస్, స్టేషన్ మాస్టర్ రైల్వే కుముద్, రీజనల్ మేనేజర్ ఆర్టీసీ కల్పన, తదితరులు పాల్గొన్నారు.



## ఫైర్ సేఫ్టీ తనిఖీలు తప్పనిసరి

**- జనావాసాల మధ్య ఉన్న అపార్ట్మెంట్ గోడౌన్లు, స్టోర్స్ , ఇతర కమర్షియల్స్ పై తరచుగా అధికారులు తనిఖీలు నిర్వహించాలి - పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్**




**మంచిర్యాల ప్రతినిధి,ఏప్రిల్04,సూర్య మేజర్ న్యూస్** రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ అధ్యక్షతన రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లా పరిధిలోని ఫైర్ శాఖ అధికారులు, సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సిఎల్, వివిధ పరిశ్రమల ఫైర్ సేఫ్టీ అధికారులతో ఏదైనా అగ్ని ప్రమాదం జరగకుండా చూసుకోవాల్సిన ముందస్తు చర్యలు, జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై గురువారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలో ఉన్నటువంటి ఫైర్ స్టేషన్స్, సిబ్బంది వివరాలు, ప్రమాదం జరిగినప్పుడు సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలు గురించి అధికారులు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఏదైనా అగ్ని ప్రమాదం గురించి సమాచారం తెలిసిన వెంటనే పరిధితో సంబంధం లేకుండా దగ్గర్లో ఉన్న ఫైర్ స్టేషన్ సిబ్బంది అధికారులు స్పందించాలని,ప్రమాదం జరిగిన దగ్గర్లో ఉన్న వాటర్ సోర్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండంతో పాటు ప్రమాదం జరిగిన ప్రదేశం యొక్క భౌతిక పరిస్థితులు తెలుసుకొని దానికి అనుకూలంగా సిద్ధం కావాలి అని సీపీ సూచించారు. భారీ, ఎత్తయిన భవనాలు,వ్యాపార,వాణిజ్యసముదాయాలు, హాస్పిటల్, పాఠశాలలు, అపార్ట్మెంట్లలో అగ్నిమాపక తనిఖీలు చేయాలనీ, మున్సిపల్, పోలీస్,ఫైర్,తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్ణీత కాలంలో తనిఖీలు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా హాస్పిటల్, పాఠశాల భవనాలు, పెట్రోల్ బంకులు,గ్యాస్ గోదాములు,వాణిజ్య భవనాలు,ఎత్తయిన అపార్టుమెంట్లలో తప్పనిసరిగా తనిఖీలు చేపట్టాలని చెప్పారు. ప్రతి అపార్ట్మెంట్లో , షాపులలో, ఇండ్లలో ఉన్న స్థలాలకు అనుగుణంగా ఫైర్ రెసిస్టెన్స్ పరికరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రజలకు భద్రత కల్పించడమే తమకు అత్యంత ముఖ్యమైన అంశమని, అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫైర్ సేఫ్టీ తనిఖీల్లో సహకరించని,నిబంధనలు పాటించని వ్యాపార,వాణిజ్య సంస్థలపై ప్రత్యేక చర్యలు తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నట్టు సిపి అన్నారు. కాంప్లెక్స్ భవనాల్లో సామర్థ్యానికి మించి వస్తువుల నిల్వ వల్ల అగ్ని ప్రమాదాల పెరిగే అవకాశం ఎక్కువ అన్నారు. కొన్ని భవనాల్లో నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్లలో షాపులు,ఇతర కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, ప్రమాదకరమైన వస్తువులు నిల్వ చేస్తున్నారని తనిఖీలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని సిపి అధికారులను ఆదేశించారు. వేసవికాలంలో వేడి వలన , నాణ్యతలేని వైర్స్ వాడడం వలన షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది అన్నారు. ప్రభుత్వ శాఖల సమన్వయంతో అప్రమత్తంగా ఉండి ప్రజల భద్రతకు కలిసి పని చేయాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు,గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్,మంచిర్యాల జిల్లా ఫైర్ ఆఫీసర్ అజయ్ కుమార్, మంచిర్యాల స్టేషన్ ఫైర్ ఆఫీసర్ దేవేందర్, బెల్లంపల్లి ఫైర్ స్టేషన్ ఆఫీసర్ అనిల్ కుమార్, ఎస్‌టిపిపి జైపూర్ సేఫ్టీ ఆఫీసర్ సురేష్,రమేష్ కుమార్, శ్రవణ్ కుమార్, పెద్దపల్లి ఫైర్ స్టేషన్ ఆఫీసర్ శ్రీనివాస్, మంథిని ఫైర్ స్టేషన్ ఇన్చార్జ్ ఆఫీసర్ సదానందం, గోదావరిఖని ఫైర్ స్టేషన్ ఆఫీసర్ సత్యనారాయణ, బసంత్ నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ సేఫ్టీ ఆఫీసర్ మల్లికార్జున్, బసంత్ నగర్ హెచ్ ఆర్ మేనేజర్ శ్యాంసుందర్, ఎన్టిపిసి సీనియర్ మేనేజర్ ఆదేష్ పాండే, ఎన్టిపిసి సేఫ్టీ ఆఫీసర్ ఏవియన్ రెడ్డి, ఆర్ ఎఫ్ సి ఎల్ సేఫ్టీ ఇంచార్జ్ సత్యనారాయణ, ఆర్ ఎఫ్ సి ఎల్ సేఫ్టీ ఆఫీసర్ గోపాల్ కుమార్, సింగరేణి రెస్క్యూ ఆఫీసర్ డిజిఎం బింగి మాధవరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు ప్రేమ్ కుమార్ రమేష్ బాబులు పాల్గొన్నారు.

## జూన్ మాసాంతం వరకు త్రాగునీటి సరఫరాపై ప్రణాళిక రూపొందించాలి- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 4 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

వేసవి అయినందున ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్య లేకుండా జూన్ మాసాంతం వరకు నిరంతరాయంగా నీటిని అందించేందుకు కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, మిషన్ భగీరథ ఈ.. ఈ. వెంకటపతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, విద్యుత్ శాఖ ఎస్.ఈ. వాసుదేవ్ లతో కలిసి గ్రామీణ నీటి సరఫరా శాఖ, మండల ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయితీ కార్యదర్శులతో వేసవి త్రాగునీటి నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 334 గ్రామపంచాయతీలు, 2 మున్సిపాలిటీలు ఉన్నాయని, ఈనెల మొదటి వారం నుండి జూన్ మాసాంతం వరకు జిల్లాలోని ప్రతి కుటుంబానికి త్రాగునీరు అందించేలా కార్యచరణ రూపొందించి పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. గృహాలు, జనాభా, నీటి అవసరాలు, నీరు అందని ఆవాసాలు, గృహాల వివరాల ప్రకారం అందుబాటులో ఉన్న నీటి వనరులను గుర్తించి సరిపడా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామపంచాయతీలలో చేతిపంపులు, బోర్ వెల్స్, మంచినీటి బావుల ద్వారా నీటి లభ్యత గుర్తించాలని, వేసవి తీవ్రత దృష్ట్యా నీటి వనరులు అందుబాటులో లేని ప్రాంతాలకు నీటి ట్యాంకుల ద్వారా, నీటి ట్యాంకులు వెళ్ళని ప్రాంతాలకు ఎడ్లబండి పై తీసుకువెళ్లి నీటి సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామపంచాయతీల పరిధిలోని వ్యవసాయ బావులు, బోర్ వెల్స్ వివరాలను అందించాలని, సూక్ష్మ ప్రణాళిక రూపొందించి నివేదిక సమర్పించాలని తెలిపారు. చేతి పంపులు, మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలను గుర్తించి తక్షణమే మరమ్మత్తు చర్యలు చేపట్టాలని, సమస్యాత్మక ఆవాసాలను గుర్తించి నీరు అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు, అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు పర్యవేక్షించాలని, మున్సిపాలిటీలలో ప్రణాళికలు రూపొందించి అందించాలని తెలిపారు. సురక్షితమైన మంచినీటిని అందించే విధంగా పైప్ లైన్ల మరమ్మత్తులు చేసే వ్యక్తులను చేసే వ్యక్తులను తక్షణమే నియమించి మరమ్మత్తు పనులు పూర్తి చేసి నీటి సరఫరాను పునరుద్ధరించాలని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాలలో ఉపాధి కూలీలకు త్రాగునీటిని అందుబాటులో ఉంచడంతోపాటు షామియానా, ఓ. ఆర్. ఎస్. సౌకర్యాలు కల్పించాలని, జన రద్దీ ప్రాంతాలలో చలివేంద్రాలుఏర్పాటుచేయాలని తెలిపారు. గ్రామపంచాయతీలలో పశువుల దాహార్తి తీర్చే విధంగా నీటి తొట్టెలలో నీటిని నిండుగా ఉంచాలని తెలిపారు. జిల్లాలో త్రాగునీటి కొరత లేకుండా అందుబాటులో ఉన్న నీటి వనరులను సక్రమంగా వినియోగించుకుని వేసవికాలం పూర్తయ్యే వరకు ప్రతి ఒక్కరికి సరిపడా త్రాగునీటిని అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల అక్రమ రవాణా -పట్టుకున్న పోలీసులు

**నేరడిగొండ ఏప్రిల్ 4,సూర్య మేజర్ న్యూస్**

ఆవులను అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం మేరకు నేరడిగొండ ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో నేరడిగొండ మండలంలోని రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద వాహనాలను తనిఖీ చేయగా రెండు బులోరు వాహనాల్లో అదిలాబాద్ వైపునుండి నిర్మల్ వైపు వెళ్తున్న 2 బొలెరో వాహనాల్లో 06 ఆవులు, మరో వాహనంలో 05 ఆవులు, 4 దూడలు క్రూరంగా తాళ్లతో కట్టబడి అక్రమంగా తరలిస్తున్నారు వాటిని పట్టుకొని ముగ్గురు వ్యక్తుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## నిస్వార్థ ప్రజాసేవ ఒక్క బిజెపి తోనే సాధ్యం

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 4, సూర్య మేజర్ న్యూస్.**




ప్రజల సంక్షేమం కోసం నిస్వార్థంగా అహర్నిశలు పాటుపడుతున్న ఏకైక పార్టీ బీజేపీ అని చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ అక్కల రమేష్, పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి లు అన్నారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన 30 మంది మహిళలు బిజెపి పార్టీలో చేరారు. వారికి చెన్నూర్ అసెంబ్లీ కన్వీనర్ అక్కల రమేష్, పట్టణ సీనియర్ నాయకులు డివి దీక్షితులు, పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామిలు వారికి పార్టీ కండువాలు కప్పి,సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.మహిళలకు బిజెపి పెద్దపీట వేసిందని,రాబోయే రోజుల్లో దేశంలో కాక ప్రపంచంలో దేశ మహిళలు బలమైన నారీ శక్తిగా రూపొందుతారని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని ఏళ్ళు గడుస్తున్న, గతంలో ఎన్నోసార్లు మహిళ రిజర్వేషన్ బిల్లు చట్టసభల్లో ప్రవేశం పెట్టినప్పటికి ఆమోదం పొందలేదని కానీ బిజెపి పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వంలో నారీశక్తి వందన్ పేరుతో బిల్లు ఆమోదం పొందిందని,ఆఘనతబిజెపిపార్టీ నరేంద్ర మోడీకి దక్కుతుందన్నారు. అందులో భాగంగానే ఉచిత గ్యాస్ సిలిండర్, జన్ ధన్ ఖాతా, స్వచ్ఛ భారత్ కింద మరుగుదొడ్ల నిర్మాణం, ముద్ర రుణాలు, సుకన్య సమృద్ధి యోజన్ పథకం, పోషణ్ అభియాన్ ఇలా అనేక సంక్షేమ పథకాలు మహిళల అభివృద్ధికి,వారి సాధికారత కోసం బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టి,అమలు చేస్తుందని వివరించారు. బిజెపి నాయకులు కార్యకర్తలను సమన్వయపరచి పార్టీ గెలుపే లక్ష్యంగా పాటుపడాలని అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని 19,21,22పోలింగ్ బూత్ కమిటీలను ఎన్నుకున్నారు.19వ పోలింగ్ బూత్ అధ్యక్షురాలుగా జువ్వాజి రాజ్యలక్ష్మి, 21వ పోలింగ్ అధ్యక్షురాలిగా పోతునూరి లలిత, ప్రధాన కార్యదర్శి విలాసాగిరి లక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా నడిమెట్ల రాజమ్మ, కార్యదర్శులుగా మానస,సలీమా, రాణి, ఇప్పట్ల లక్ష్మణ్, నడిమెట్ల పోశం,విలాసాగిరి కొమురయ్య,22వ పోలింగ్ బూత్ అధ్యక్షురాలిగా గోమాస గంగ, ప్రధాన కార్యదర్శి స్రవంతి, ఉపాధ్యక్షురాలుగా కమల, కార్యదర్శులుగా సరిత, అనిత, శృతి, విజయ, శక్తి కేంద్ర ఇంచార్జ్‌గా పోతులూరి రాజేందర్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు తుపాకుల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శులు రమేష్,పిట్ట రాజమౌళి, సీనియర్ నాయకులు రాంటెంకి దుర్గరాజు,జువ్వాజి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 7న ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష..అంతర్జాలంలో హాల్ టికెట్లు

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 4, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్లను అధికారిక వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకుని, ఏప్రిల్ 7న నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరు కావాలని పాఠశాల ప్రిన్సిపాల్ జయకృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 2024-25 విద్య సంవత్సరంలో మందమర్రి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ఉన్న వంద సీట్ల కొరకు అలాగే 7, 8, 9, 10 వ తరగతిలో మిగిలిన సీట్ల కొరకు దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసుకుని, ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్ లను telanganams.cgg.gov.in గల వెబ్సైట్ నుండి హాల్ టిక్కెట్ ను డౌన్లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ 7న ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా 7 నుండి 10 వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మందమర్రి పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ(మోడల్) పాఠశాల, కార్మెల్ పాఠశాల, సింగరేణి పాఠశాల లలో ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

## షీ టీం పనితనానికి అరుదైన గౌరవం

### - Coffe With She team Members

### - మౌనంగా ఉండొద్దు ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం - మహిళల రక్షణ కోసమే షీ టీంలు : సీపీ రామగుండం



**మంచిర్యాల ప్రతినిధి,04ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**

మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చునని, మహిళల రక్షణ కోసమే షీ టీమ్స్ పనిచేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు.గురువారం రామగుండం పోలీస్ కమీషనర్ ప్రధాన కార్యాలయంలో రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల షీ టీంల సభ్యుల పని తనానికి గౌరవంగా సీపీ తన కార్యాలయం కూర్చోపెట్టి Coffe With She team Members ప్రోగ్రాం నిర్వహించి పని తీరు అభినదించి వారు మహిళల, విద్యార్థుల రక్షణ కోసం చేస్తున్న చర్యలు, అవగాహన కార్యక్రమాలు,భవిష్యత్తులో మహిళల రక్షణకి చేయవలసిన కార్యక్రమాలు పై సీపీ సమీక్ష సమావేశం నిర్వహించి వారితో మాట్లాడారు.మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మహిళలు సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆకతాయిలు మహిళలను, విద్యార్థినిలను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు, యువతులు ఏలాంటి సమస్యలు ఉన్నా ఎవరూ మౌనం ఉండకుండా నేరుగా షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేయాలి. డయల్ 100 లేదా రామగుండం పోలీస్ కమీషనరేట్ షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700 కు లేదా నేరుగా షీ టీమ్స్‌కు కూడా ఫిర్యాదు చేయవచ్చు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విటర్ వేదికల మీదుగా కూడా ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం అని సీపీ తెలిపారు.షీ టీం సభ్యులకు సీపీ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించడం జరిగిందిఈ సంవత్సరం నుండి కమీషనరేట్ పరిధిలో 205 అవగాహనా సదస్సు లు, 690 హాట్ స్పాట్స్ విజిట్, ఈవ్ టీసింగ్ పాల్పడుతున్న 22 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడం జరిగింది.18 ఫిర్యాదులు రాగా 04 ఎఫ్ఐఆర్ కేసులు, 11 ఈ-పెట్టీ కేసులు నమోదు చేవామన్నారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులను ఇబ్బందిలకు గురి చేస్తున్న 22 మంది ని రెడ్ హ్యాండెడ్గా పట్టుకొని వారి వద్ద నుండి 10 బైక్స్ స్వాధీనం చేసుకోవడం జరిగింది అందులో 13 మంది మైనర్లు ఉండగా వారి తల్లితండ్రులను పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, పెద్దపెల్లి షీ టీం ఇన్చార్జి ఎస్ఐ రాజేంద్రప్రసాద్ మంచిర్యాల షీ టీం ఎస్ఐ హైమా, పెద్దపెల్లి మంచిర్యాల జిల్లాల షీ టీం సభ్యులు పాల్గొన్నారు.

## బెల్ తరోడా అంతరాష్ట్ర చెక్ పోస్టును తనిఖీ చేసిన ఎఎస్పీ

**తానూర్,04ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**



తానూర్ మండలంలోని మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న బెల్ తరోడ చెక్ పోస్టును భైంసా ఏఎస్పీ సుభాష్ కాంతిలాల్ పాటిల్ గురువారం తనిఖీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు ఎన్నికల నియమావళి పాటించాలని సూచించారు. పరిమితికి మించి డబ్బులు తరలించిన ,అక్రమంగా మద్యం రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇందులో ఎస్ఐ లోకం సందీప్, సిబ్బంది పాల్గొన్నారు.